ఇలా నిధులు రద్దు చేస్తే గిరిజన విద్య ఎలా..?

విశాలాంధ్ర-కురుపాం : గతంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు సగంలో నిర్మణాలు ఉండగా నిధులు రద్దు చేస్తే ఎలా అని విద్యార్థులు తల్లి తండ్రులు ,గిరిజన సంఘాలు మండిపడుతున్నాయి. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల లో అధనపు తరగతి గదులు నిర్మణానికి 196.76లక్షల రూపాయల నాబార్డు నిధులు మంజూరు చేశారు. నిర్మాణ పనులు లో భాగంగా మూడు స్లాబ్ లు ,రూముల కట్టడం సగం పూర్తైన తర్వాత సకాలంలో పెండింగ్ బిళ్ళు విడుదల చేయక పోవడమే కాకుండా మిగిలిన పనులు చేపట్టేందుకు అవసరమైన సుమారు కోటి రూపాయలు నాబార్డు నిధులు దారి మళ్లించి ఇక్కడ మంజూరు రద్దు చేశారు. ఫలితంగా భవన నిర్మణాలు మూడేళ్ల గా అర్ధాంతరంగా నిలిచి పోయి పాఠశాల ఆవరణలో దిష్టిబొమ్మను తలపించేలా ఉంది. అలాగే గురుకులానికి ఇంటర్మీడియట్ మంజూరు చేసిన సందర్భంగా ఇంటర్మీడియట్ తరగతులు, కళాశాల భవనం నిమిత్తం ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలెప్మెంట్ ఫండ్ క్రింద 5కోట్లు రూపాయలు మంజూరు చేశారు. హుసారుగా గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. కొద్ది రోజుల కే నిధులు నిలుపుదల చేయటం తో పునాది ,పిల్లర్ ప్రేమ్ లకే పరిమితము అయ్యాయి నిర్మణాలు. 609మంది చదువు తున్న పాఠశాల లో విద్యార్థులు కుఅవసరమైన తరగతి గదులు ,వసతి గదులు ,కిచెన్ ,మరుగుదొడ్లు ,ఇంటర్నల్ సిసి కాలువలు ,సిసి రోడ్లు లేకపోవడంతో విద్యార్థులు ఏకకాలంలో రోగాలు బారిన పడుతున్నారు. స్వయంగా జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాఠశాల ను సందర్శించి పాఠశాల వాతావరణం కల్పించలేకపోవటం దురదృష్టం అన్నారు. వీలైనంత త్వరలో పాఠశాల ను ఎపి లోనే మోడల్ గురుకుల పాఠశాలగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. కానీ మంత్రి ఆదేశాలు బేఖాతరు చేసిన జిల్లా యంత్రాంగం నేటికీ రెండు వారాలు కావస్తున్నా ఒక్క రూపాయి కూడా పాఠశాల అభివృద్ధి కి నిధులు విడుదల చేయలేదని సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు చెప్పకనే చెపుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం... నిధులు వస్తే అభివృద్ధి చేస్తాం : డిఈఈ చాణుక్య

గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కోటి అరవై అయిదు లక్షల రూపాయల తో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభం చేస్తామని తెలిపారు. ప్రస్తుతానికి తాత్కాలిక వంటగది, వాటర్ ట్యాంక్‌ల మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మణాలు పూర్తి చేస్తున్నామని అన్నారు. నిధులు విడుదల లేకుండా అడుగు ముందుకు వేయలేని పరిస్థితి వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి :
సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు

గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల ,ఏకలవ్యపాఠశాల లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి ,అర్ధాంతరంగా నిలిచి పోయిన భవనాలు పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని మన్యం జిల్లా సిపిఐ కార్యదర్శి కూరంగి మన్మథ రావు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలి

విశాలాంధ్ర-బెలగాం : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన నిరుద్యోగ సంక్షేమ సంఘం, పేరెంట్స్ అసోసియేషన్, ఐలూ, కాంగ్రెస్, ఎపి రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రెండో రోజు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల ప్రాణాలకు పాలకులు అధికారులు విలువనివ్వాలని, గిరిజన సంక్షేమ శాఖ విద్యా సంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు పరిహారం చెల్లించాలని, ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చొరవ తీసుకుని గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా డైట్ చార్జీలు పెంచి పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఎఎన్ఎం లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, ద పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పార్వతీపురం డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వారణాసి శ్రీహరి, చుక్క చంద్రరావు, ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఈ.వి నాయుడు, కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీశంకర్రావు, ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ (ఐలూ) జిల్లా అధ్యక్షులు ఎం.వి రమణ, గిరిజన సంక్షేమ నిరుద్యోగ సంక్షేమ సంఘం నాయకులు అల్లు చందు, గౌరీశ్వరీ, రజిని, అమల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం కలెక్టర్‌కు అరుదైన గౌరవం

కలెక్టర్లకు శిక్షణ ఇచ్చేందుకు ముస్సోరిలోని ఎల్‌బీఎస్ఎన్ఏఏ నుంచి ఆహ్వానం

విశాలాంధ్ర -పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. ప్రభాకర రెడ్డికి ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ నుంచి అరుదైన గౌరవం లభించింది. ఈనెల 27, 28తేదీల్లో రెండు రోజులు ముస్సోరిలో జిల్లా కలెక్టర్ల కోసం NAKSHA కార్యక్రమంపై నిర్వహించే రెండు రోజుల శిక్షణ, వర్క్ షాపుకు రావాలని ప్రభాకరరెడ్డిని ఆహ్వానించింది. కలెక్టర్లకు 27న నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రెవిన్యూ ఎక్స్పర్ట్ (భూ సమస్యల దేశ స్థాయి నిపుణులు) శిక్షణ ఇవ్వాలని బి ఎన్ యుగంధర్ సెంటర్ ఫర్ రూరల్ స్టడీస్ డైరెక్టర్ కోరారు. రెవెన్యూ, సర్వే మరియు భూ రికార్డుల వంటి భూ పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన విషయాలపై దేశంలోనే అత్యంత అనుభవం, మంచి పరిజ్ఞానం కలిగిన అధికారిగా కలెక్టరుకు మంచి పేరు ఉండటంతో ఆయన్ని ఈమేరకు ఆహ్వానించింది. గత నెలలో జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ప్రవేశపెట్టిన రెవెన్యూ క్లినిక్ ఎంతో ఫలితాలను ఇస్తున్నాయి.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు చేసిన మంత్రివర్గ తీర్మానాన్ని రద్దు చేయాలి

రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సభ

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో దుగ్గేరులో పనసభద్ర పంచాయితీ గ్రామాల గిరిజనులు, రైతులతో సభ జరిగింది. ఈ సభలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ 2000 మెగావట్ల పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌ను దుగ్గేరులో ఏర్పాటు చేయాలని చేసిన మంత్రివర్గ తీర్మానాన్ని రద్దుచేసి, ఈ ఏరియాలో రైతులకు ఉపయోగపడే సురాపాడు మినీ రిజర్వాయర్ ను ఏర్పాటు చేసి పంట భూములకు నీరు అంధించాలని అన్నారు. ప్రజానీకానికి ఉపయోగపడే ప్రాజెక్టులు తీసుకురాకుండా కేవలం కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడే ఇటువంటి ప్రాజెక్టులను తీసుకురావడం వలన ఎంతోమంది గిరిజనులు, రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములను ఉంటున్న గ్రామాలను ఖాళీ చేసి బిచ్చగాళ్ళుగా మారిపోతున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టు వస్తే దాదాపుగా 1000 ఎకరాల భూమిని ఈ రైతులు కాళీ చేయాల్సి వస్తుందని, కోంజుపాక, ఆలగురువు, మెండంగి వంటి గ్రామాలు పూర్తిగా ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇదివరకు కురుకుటి ఏరియాలో ఇదే పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు కు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించారని అలాగే అనంతగిరి మండలంలో 1800 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు జారీ చేయడం వలన అక్కడి గిరిజన రైతంగం తమ భూములు ఇచ్చేదే లేదని పోరాడుతున్నారని మనం ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాడకపోతే మనం సాగు చేసుకుంటున్న ఈ భూములను ఉంటున్న ఈ ఇళ్లను ఖాళీ చేయవలసి వస్తుందన్నారు. వెంగళరాయ సాగర్ తోటపల్లి రిజర్వాయర్ల నుంచి వీటిని ఇక్కడకు పంపు చేస్తామని చెబుతున్నారు. కానీ ఆ ప్రాజెక్టులు నిర్మించిన ఉద్దేశం ఆ ఆయకట్ట రైతులకు నీరు అందించడం కానీ ఆ పనికి పూనుకోకుండా ఆ రైతులకు నీరు అందించకుండా ఇప్పుడు ఆ నీటిని ఇక్కడకు మళ్ళీస్తాము అంటే అది ముమ్మాటికి ఆ రైతులకు అన్యాయం చేయడమే అవుతుంది. కావున వెంగలరాయ సాగర్, తోటపల్లి బ్యారేజ్‌ల పూర్తి సామర్థ్యంతో ఆయకట్ట రైతులు అందరికీ కచ్చితంగా మీరు అందించాలి అని అన్నారు. అలాగే ఈ ప్రాజెక్టును వెనక్కు తీసుకోకపోతే ఈ ప్రాంత గిరిజనులు, రైతు, కూలీల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే ఈ పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌ను ఎదుర్కోవడానికి అన్ని గ్రామాల వారు కమిటీగా ఏర్పడి ఉద్యమించాలని ఈ సభ తీర్మానించింది. ఈ కార్యక్రమానికి రైతు కూలీ సంఘం నాయకులు ఊయక ముత్యాలు, పి శ్రీనునాయుడు, ఎం.భాస్కర్‌రావు, ఎం.ప్రసాద్, పి అసిరి, అలాగే పనసభద్ర పంచాయతీ గ్రామాల పెద్దలు నాగేశ్వరరావు (ఆలగురువు), కొర్ర గంగులు, సోములు (దుగ్గేరు), పీడిక అప్పారావు (మూలవలస) రాయల అప్పారావు (ఎర్రసామంత వలస), గిరి (గిరిజన నాయకులు), శ్రీధరపు ఆనంద్ (ఎర్రమట్టి వలస), చౌదరి (పనసభద్ర వైస్ ప్రెసిడెంట్), సింహాచలం (మార్కొండపుట్టి), సీతయ్య (బొడ్డు సామంత వలస) కొండ తామర దొర, కొండ తామర లచ్చన్న (మెండంగి) తదితరులు పాల్గొన్నారు.

120 లీటర్ల నాటు సారాతో ఇద్దరు వ్యక్తులు అరెస్టు...

రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ : ఎక్సైజ్ సిఐ పి.శ్రీనివాస్

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం ప్రోహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెండు ద్వచక్ర వాహనాలపై అక్రమంగా నాటుసారా తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని 120 లీటర్ల నాటుసారా, రెండు ద్విచక్ర వాహనాల ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసామని ఎక్సైజ్ సిఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నవోదయం 2.0 అమలులో భాగంగా కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో ఉన్న జియ్యమవలస మండలంలో తాళ్ళుదుమ్మా, అల్లువాడ గ్రామ పరిధిలలో నాటు సారా అమ్మకాలు నిరోధించే ఉద్దేశ్యంతో మంగళవారం ఉదయం దాడులు నిర్వహించగా 120 లీటర్లు నాటు సారాను ద్విచక్ర వాహనాలతో రవాణా చేస్తుండగా చినమేరంగి గ్రామానికి చెందిన వెలగాడ చందు, బొమ్మాళి నవీన్ లనం అరెస్ట్ చేసామని, అలాగే వారికి నాటు సారా సప్లయ్ చేసిన వారి కోసం తదుపరి విచారణ చేసి వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని అరెస్టు చేసిన వీరిద్దరిని జుడీషియల్ రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారుల గర్భిణీల బాలింతల రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని పౌష్టికాహారం ప్రతి చిన్నారికి సక్రమంగా అందాలని ఇన్చార్జి సిడిపిఓ విజయ్ గౌరీ సూచించారు. మంగళవారం స్థానిక ప్రాజెక్టు పరిధిలో మాసాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను సమయాన్ని తెరిచి పౌష్టికాహారాన్ని సక్రమంగానే పంపిణీ చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన యాప్ ద్వారా ప్రతి వివరాలను నమోదు చేయాలని, గర్భిణీల్లో రక్తహీనత లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశానికి సూపర్వైజర్లతో పాటు అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు.

జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి గిరిజన విద్యార్థుల సమస్యలు

విశాలాంధ్ర -కురుపాం : కురుపాం గిరిజన సంక్షేమ బాలికల గురుకులం, ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ఏకకాలంలో హెపటైటిస్-ఎకి గురైన సమస్యను జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (డిల్లీ)చైర్‌పర్సన్ అంతర్‌సింగ్ దృష్టికి డిల్లీలో తీసుకుని వెళ్ళారు. మంగళవారం అరకు ఎంపీ జి.తనూజా రాణి, ఎంపీ డాక్టర్ ఎం.గురుమూర్తి గిరిజన సంక్షేమగురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులకు జరిగిన కలుషిత నీటి ఘటనను వివరించి వినతిపత్రం సమర్పించిచారు. ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఉమ్మడి విశాఖ జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర, మాజీ డిప్యూటీ సీఎంలు రాజన్నదొర, పుష్పశ్రీవాణి, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అరకు మాజీ ఎంపీ జి.మాధవి, జిసిసి మాజీ చైర్పర్సన్, ఉమ్మడి విజయనగరం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ స్వాతిరాణి పార్వతీపురం మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షులు శత్రుచర్ల.పరీక్షిత్ రాజు పాల్గొన్నారు. సమస్య విన్న జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య స్పందించి వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ ఎస్టీ కమీషన్ ప్రత్యేక బృందం పంపిస్తామని సమగ్రమైన దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.

1600 కేజీల పిడీఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో మంగళవారం వ్యానులో అక్రమంగా తరలిస్తున్న 1600కేజీల పిడీఎస్ బియ్యాన్ని తహసీల్దార్ అల్లు సత్యనారాయణ పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని జడ్డంగి ఎంఎల్ఎస్ కేంద్రానికి తరలించామని, బియ్యం తరలిస్తున్న వ్యక్తిపై 6ఏ కేసు నమోదు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ దాడిలో విఆర్వోలు, కనిగిరి మురలీకృష్ణ, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : రానున్నకాలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు శతకం బుల్లిబాబు ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమినేని లీలా కృష్ణ నాగేంద్రప్రసాద్ మంగళవారం తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గంలోని మండల పరిధిలోని మొద్దులగూడెం(తోటపల్లి) గ్రామంలో వైసిపి పార్టీ నుండి సుమారు 11కుటుంబాలు సోడిముత్తయ్య, సోడిఏసు, ముసికి గంగరాజు కారం అశోక్, కోవాసి రమేష్, మడకం ప్రదీప్, అప్పన్న పైడ్రాజు, కోవాసి రవి, కోవాసి కన్నయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమినేని లీలాకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల అధ్యక్షులు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరినటు వంటి వారు మాట్లాడుతూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విధి విధానలు నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కడుపు సత్యనారాయణ (క్రాంతి), సయ్యద్ సర్వరాజు, కుంజా రమేష్, మడకం జానయ్య, ఎల్లం సాయిబాబు, కారం దేవరాజు, కుంజా గాంధీ, దుర్గరావు, మడకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు జలవిద్యుత్ కేంద్రం సమీపంలో కొలువై ఉన్న వనదుర్గ అమ్మవారి దేవాలయం వద్ద మంగళవారం భారీ అన్నసమారాధన కార్యక్రమం మోటారు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతీ ఏటా దసరా నవరాత్రులను పురస్కరించుకొని అన్నసమారాధన చేయడం ఆనవాయితీ. ఈ సందర్భంగా వేకువజామునే అమ్మవారికి పంచా మృతాలతో అభిషేకం, అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం నుండి భారీ అన్నా సమారాధన నిర్వహించారు. చుట్టుప్రక్కల ప్రజలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి వ్యక్తికి ఈకేవైసీ తప్పనిసరి

ఏపీఓ రామ్‌ప్రసాద్

విశాలాంధ్ర-జీకే వీధి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పని చేయాలంటే జాబ్ కార్డ్ కలిగి ఉన్న ఉపాధి శ్రామికులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకొనవలెను. చేయించుకోలేని ఉపాధి శ్రామికులు ఉపాధి పనులు చేయుటకు అవకాశం లేదని మండల ఏపీవో సిహెచ్ రాంప్రసాద్ అన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబ్ కార్డ్ కలిగే ఉన్న వ్యక్తులు ఎక్కడ ఉన్నా సంబంధిత పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ వద్దకు వచ్చి ఖచ్చితంగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. హౌసింగ్ లేక ఇతర పనుల మంజూరుకు జాబ్ కార్డ్ ప్రధాన పాత్ర పోషించుచున్నదన్నారు. తప్పనిసరిగా అందరూ ఈకేవైసీ (ముఖ ఆధారిత హాజరు) చేయించుకోవాలని ఆయన తెలియజేశారు.

నీటి సమస్య పరిష్కారానికి 'జలజీవన్ మిషన్' : సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : గిరి గ్రామాలలో నీటి సమస్య పరిష్కారానికి 'జలజీవన్ మిషన్ పథకం' ఎంతగానో దోహదపడుతుందని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మండలంలోని చింతపల్లి మేజర్ పంచాయతీ గడపరాయి గ్రామంలో 2022వ సంవత్సరంలో 9.90 (తొమ్మిది లక్షల తొంబై వేల రూపాయలు)తో మంజూరైన జల జీవన్ మిషన్ పథకాన్ని కూటమి నాయకులతో కలిసి మంగళవారం ఆమె లాంఛనగా ప్రారంభించారు. అధికారులతో మాట్లాడి జలజీవన్ మిషన్ పథకం ద్వారా తమ గ్రామానికి త్రాగునీరు అందిస్తున్నందుకు గ్రామస్తులు సర్పంచ్ పుష్పలతతో పాటు కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సేవా ఈశ్వరమ్మ, చిందాడ అప్పారావు, కిముదు కృష్ణమూర్తి, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, టిడిపి నాయకులు ఏనుగుల సత్యనారాయణ, షేక్ ఖాసిం వల్లి, రుత్తల సత్యనారాయణ (అర్జున్), గాంధీ పడాల్, వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, సీనియర్ నాయకులు సాగిన గంగనపడాల్, బూసరి కృష్ణ, ముత్తా శ్రీను, లోవ రాజు, గ్రామీణ నీటిపారుదల శాఖ జేఈ స్వర్ణలత, అశోక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సర్వసభ్య సమావేశంలో తీర్మానం

విశాలాంధ్ర-జీకే వీధి : మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఏపీపీ బోయిన కుమారి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పంప్ స్టోరేజ్ వల్ల అక్కడి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని దానిని రద్దు చేయాలని గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిబాబు డిమాండ్ చేశారు. సభ్యులు అనుకూలంగా వ్యవహరించడంతో ఏకగ్రీవంగా తీర్మానించారు. ముఖ్యంగా జాతీయ రహదారి నిర్మాణం కారణంగా నష్టపోతున్న కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఎంపీపీ కోరారు. నష్టపరిహారం చెల్లిస్తామని తీర్మానించారు. ప్రభుత్వ శాఖల పరిధిలో గ్రామాల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలసుందర బాబు, ఎంపీడీవో రమణబాబు, తహసీల్దార్ అన్నజీరావు, ఏటీడబ్ల్యూఓ వినాయకరావు, హౌసింగ్ ఏఈ లక్ష్మీ విమల, ఏపీఓ రాంప్రసాద్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

అరకు సీఐ హిమగిరి

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మితిమీరిన వేగంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పదని అరకు సీఐ హిమగిరి హెచ్చరించారు. మండల కేంద్రంలోని చాపరాయి జాతీయ రహదారిలో స్థానిక ఎస్సై పాపినాయుడుతో కలిసి వాహనాల తనఖీని చేపట్టారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వాహించారు. అనంతరం వాహనదారులతో ఆయన మాట్లాడారు. ప్రయాణికుల పట్ల ఆప్యాయత కలిగి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించి ప్రయాణించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోద్దని అన్నారు. వాహనదారులు రికార్డులు కలిగి ఉండాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిపై ఇంచార్జ్ జేసీ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : జిల్లా అభివృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంతో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయం, సెరికల్చర్, ఫిషరీస్, హార్టీకల్చర్, యానిమల్ హస్బెండరీ, డీఆర్‌డీఏ, డ్వామా మరియు పంచాయతీ రాజ్ వంటి కీలక శాఖల పనితీరును ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. వ్యవసాయం, ఈ-పట్టా, ఈ-క్రాప్‌పై?రైతులకు ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయం సకాలంలో అందడానికి ఈ-పట్టా మంజూరు మరియు ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియల ద్వారా పంట బీమా, కరువు సహాయం వంటి ప్రయోజనాలు సులభంగా అందుతాయన్నారు. పీఎం కిసాన్ దరఖాస్తులు: వీఆర్వో, ఎంఆర్వో లాగిన్లలో పెండింగ్‌లో ఉన్న పీఎం కిసాన్ దరఖాస్తుల్లోని అవాంతరాలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా అర్హులైన రైతులకు, ముఖ్యంగా ఆర్ఓఎఫ్ఆర్ పట్టా రైతులకు కూడా బ్యాంకుల సహకారంతో రుణాలను మంజూరు చేయించాలని అధికారులకు సూచించారు. ?అలాగే రైతులు పండించిన పంటలకు దళారుల ప్రమేయం లేకుండా మంచి మద్దతు ధర అందించేలా చూడాలన్నారు. జిల్లాలో అవకాడో, లిచీ వంటి పండ్ల మొక్కల సాగును పెంచాలని, రైతులకు ఆధునిక పరికరాలను అందించి, నూతన సాగు పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. సూక్ష్మ నీటి పారుదల వ్యవస్థను మెరుగు పరచడానికి బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పరికరాలు, స్ప్రింక్లర్లు లేదా ఫాగర్ల వంటి సాధనాలను రైతులకు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో మల్బరీ సాగు విస్తరణను పెంచాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా రైతులకు ప్రోత్సాహకాలు అందించాలని పట్టు పరిశ్రమ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలోని మత్స్యకారులకు ప్రజా నీటి వనరులలో చేపలు పట్టుకోవడానికి అనుమతులు మంజూరు చేయాలని, అలాగే చేప పిల్లల పంపిణీని చేపట్టాలని సూచించారు. పశు మరణాలను తగ్గించేందుకు పశువులకు విధిగా టీకాలు వేయించాలని, పశుగ్రాస కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ఉన్న పశు సంపదను పశు బీమాలో నమోదు చేయించాలని ఆదేశించారు. ఖరీఫ్, రబీ వంటల కోసం జిల్లాలో యూరియా, డీఏపీ నిల్వలను పెంచుకోవాలని మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నిర్ణయించిన ధరకు ఎరువులను అందించాలని, పంపిణీ తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజనలో అర్హులైన సభ్యులను తప్పక నమోదు చేయించి, ఆపత్కాలంలో వారికి ప్రయోజనం అందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్లు వెడల్పుపై మౌనం వహిస్తున్న అధికార పార్టీ ముఖ్య నాయకులు

అధికారం ఉంటే రాజకీయ లబ్ధి అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకుల ఉద్దేశం
పాడేరు నియోజకవర్గంలో కొత్త ట్రెండ్ రాజకీయ వ్యాపారం

విశాలాంధ్ర-పాడేరు : రాష్ట్ర రాజకీయాలు అభివృద్ధివైపు ముందుకు దూసుకుపోతుంటే అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం అధికార పార్టీ నాయకుల రాజకీయ కొత్త ట్రెండు మొదలైందని చెప్పొచ్చు. పాడేరుపట్టణం అల్లూరి జిల్లా కేంద్రం కావడంతో నలుమూలాల నుండి పలు పనుల నిమిత్తం అలాగే పర్యటక ప్రాంతం కావడంతో అధిక వాహన రద్దీ పట్టణంలో నెలకొంది. దీంతో రోడ్డు విస్తరణ చేయాల్సి ఉన్నప్పటికీ దీన్ని అధికార పార్టీ నాయకులు ఎలా ఆపాలని విచిత్రమైన ఆలోచన చేయడం చాలా గమనర్హం. గతంలో కలెక్టర్గా పనిచేసిన సుమిత్ కుమార్ అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రోడ్డు విస్తరణ చేయాలనే ఉద్దేశంతో రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టినప్పటికీ ఆనాడు రాజకీయ పలుకుబడితో అడ్డుకున్న పరిస్థితి. కోర్టు ఆదేశాలతో నేడున్న కలెక్టర్ రోడ్డు విస్తరణ పనులు మొదలు పెడితే దాన్ని నేడు అధికారంలో ఉన్న అధికార పార్టీకి చెందిన నాయకులు రాష్ట్ర రాజధాని దగ్గరికి వెళ్లి మంతనాలు చేసి రోడ్డు విస్తరణ పనులు తాత్కాలికంగా నిలిపివేశారని ఆరోపణలు ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యే రోడ్లపై బైఠాయించి రోడ్డు విస్తరణ జరిగితే ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందని ముఖ్య ఉద్దేశంతో గిరిజనుల పక్షాన నిలబడితే అధికార పార్టీ నాయకులు ఎలా రాజకీయ వ్యాపారం చేయాలనే ఆలోచనతో గిరిజన ప్రాంత అభివృద్ధిని పక్కనపెట్టి సొంత నిర్మాణ వాణిజ్య సముదాయాలపై దృష్టి పెట్టి కోట్లలో ఆస్తులు సంపాదించుకుంటున్నారు. రాష్ట్ర రాజధానిలో ఉన్న ముఖ్యమంత్రి గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం ఆలోచిస్తే పాడేరు నియోజకవర్గంలో ఉన్న అధికార పార్టీకి చెందిన నాయకులు మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ అధికారంలో ఉన్నప్పుడే దండుకోవాలనే సామెత అమలు చేస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ప్రజలు అభివృద్ధి కోసం ఆలోచిస్తే అధికార పార్టీ నాయకులు పెదదారి పెట్టడం సిగ్గుచేటు పదవులు లేనప్పుడు అయ్యో పదవులు వచ్చినప్పుడు కుయ్యో అన్నట్టు అధికార పార్టీ నాయకుల వ్యవహారం ఉంది. ప్రజా ప్రతినిధులు ఉన్నత స్థాయి అధికారులు ఆలోచన చేసి పాడేరు పట్టణంలో రోడ్లు వెడల్పుపై దృష్టి సారించి అధిక రద్దీ ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి రోడ్లు వెడల్పు చేస్తే పట్టణ అభివృద్ధితోపాటు వాహనా ప్రమాదాలు జరగకుండా నియంత్రించ వచ్చునని రాజకీయ విశ్లేషకులు గిరిజన మేధావులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

పీఠాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : పట్టణములో కొత్తవలస దుర్గ చెట్టు ఆవరణలో వెలిసినటువంటి శ్రీ విద్యా సర్వ మంగళ దేవి పీఠాన్ని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయనా సందర్శించి మొక్కులు చెల్లించారు. మంగళవారం ఆయన పీఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ మురుపాక కాళిదాసు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి జరిపారు. అమ్మవారి శక్తి పీఠంలో కొలువై ఉన్న దేవతామూర్తులకు పూజలు జరిపించి నూతన పట్టు వస్త్రాలను అలంకరించారు .అనంతరం సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలు మధ్య ఆశీర్వదించి, ఆస్థాన మండపంలో అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదం అందించారు.

ఘనంగా జీసీసీ చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండల కేంద్రంలోని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం అరకు పార్లమెంట్ టి యు ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎం స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం స్వామి మాట్లాడుతూ భవిష్యత్తులో ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని భగవంతునికి ప్రార్థిస్తున్నానని చెప్పారు.భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు చేయాలని, గిరిజన ప్రాంతానికి తన సేవలో ఎంతో ఉపయోగకరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పీఎస్ఎస్ అధ్యక్షులు భాస్కరరావు, కించమండ పంచాయతీ మాజీ సర్పంచ్ పొత్తి, మండల యువ నాయకులు త్రినాథ్, కమలాకర్, జక్కయ్య, నరసయ్య, కామరాజు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి

అరకు పార్లమెంట్ అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు అనంతగిరి మండలం చిలకలగెడ్డలో తెదేపా మండల అధ్యక్షుడు బుజ్జిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపిస్తూ సంబరాలు చేసుకున్నారు కార్యక్రామంలో నాయకులు గాలి నరేంద్ర కొత్తూరు గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బిడ్డ లక్ష్మణరావు మహిళలు లక్ష్మి వెంకటలక్ష్మి గౌరీ చిన్న శంకర్రావు మరియు చిలకలగడ్డ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా దారాలమ్మ జాతర

విశాలాంధ్ర-మోతుగూడెం : అల్లూరి జిల్లా, చింతూరు మండలం, మోతుగూడెం, పొల్లూరు గ్రామాల మధ్యలో వెలసినటువంటి దారాలమ్మ తల్లీ జాతరను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఈ జాతరను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ ఉంటారు. అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొల్లూరు, మోతుగూడెం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారికి పసుపు, కుంకుమ, సమర్పించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఈ జాతరకు వచ్చినటువంటి వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోతుగూడెం, పొల్లూరు, ఒరిస్సా, ఛతీస్గఢ్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ జాతరలో ఎటువంటి అవాంఛనీయక సంఘటన జరగకుండా పోలీస్ వారు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా బొర్రా నరేష్‌కుమార్ ఎన్నిక

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : రంపచోడవరం

నియోజకవర్గం గౌరవ శాసన సభ్యురాలు రాష్ట్ర ఎస్టి సంక్షేమ కమిటీ చైర్పర్సన్, ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా బొర్రా నరేష్ కుమార్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు కార్యకర్తలు జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం మిరియాల శిరీష దేవి నాయకత్వం వర్ధిల్లాలనీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొంది చంద్రయ్య, మామిడి రాజు, గుటాల రమణయ్య, బీరక సూర్య ప్రకాష్, స్కూల్ చైర్మన్ శంకర్రావు, రాజేంద్రప్రసాద్, పెట్టా ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శక్తి టీంల అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా

ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం పార్వతీపురం జెపి ఎపి బిసి డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్, శ్రీజన్ స్కూల్, నారాయణ హైస్కూల్ పార్వతీపురం పట్టణ పరిధిలో ఉన్న విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, డయల్ 112 సేవలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154), హెచ్సీ యు.గురుమూర్తి, శక్తి టీం 1 పాల్గొన్నారు.

కాఫీ రైతులకు నష్టపరిహారం అందే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వీరన్న పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా నష్టపోయిన కాఫీ, మిరియాల రైతులకు పూర్తిస్థాయి నష్టపరిహారం అందే వరకు కాంగ్రెస్ పార్టీ వారికి సంఘీభావంగా ఉంటుందని ఆ పార్టీ అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్నపడాల్ (బాబులు) అన్నారు. అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని చాపరాతి పాలెం నుంచి పెదవలస గ్రామం వరకు గల 4 కిలోమీటర్ల జాతీయ రహదారుల విస్తరణ పనులలో భాగంగా కాఫీ, మిరియాల పంటలు నష్టపోయిన గిరిజన రైతులు తమకు పరిహారం చెల్లించాలని కోరుతూ గత 10 రోజులుగా శాంతి యుతంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు మంగళవారం పెదవలస కేంద్రంగా బాధిత రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాగిన కృష్ణ పడాల్, కార్యదర్శి లకే వెంకటరమణ, చింతపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్ర రావు తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నిరాహార దీక్ష చేస్తున్న కాఫీ రైతులకు మద్దతుగా సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వీరన్నపడాల్ మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణ పనుల్లో పంటలను కోల్పోయిన రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసి వాస్తవ పరిస్థితులను తమకు నివేదించాలని సూచించడంతో తాము దీక్ష శిబిరం సందర్శనకు రావడం జరిగిందన్నారు. పెదవలస, చాపరాతి పాలెం గ్రామాలకు చెందిన ఆదివాసీ గిరిజన కాఫీ రైతులకు అందవలసిన నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించేంత వరకు కాంగ్రెస్ పార్టీ రైతులకు సంఘీభావంగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన బరోసా కల్పించారు. తరతరాలుగా ఈ ప్రాంతంలో గిరి రైతాంగం కాఫీ మిరియాలు పంటలను జీవనాధారంగా చేసుకుని జీవిస్తుంది అన్నారు. అటువంటి జీవనాధారాన్ని కోల్పోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి పనులకు గిరిజనులు ఏనాడు వ్యతిరేకులు కాదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కాఫీ తోటల వలన గిరిజనులకు కలిగే నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు వంతల బాబురావు, పెదవలస చాపరాతి పాలెం గ్రామాలకు చెందిన బాధిత రైతులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-చింతూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం, అర్థశాస్త్ర విభాగం మరియు జాతీయ సేవా విభాగాల ఆధ్వర్యంలో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'పై ప్లకార్డులు, నినాదాలతో ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం మాట్లాడుతూ ప్రతిరోజు కొనుగోలు చేసే వస్తువుల ధరల్లో జీఎస్టి మినహాయింపు పై వినియోగదారులకు అవగాహన కల్పించేలా గ్రామాల్లో విద్యార్థులు చైతన్యం కల్పించాలని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.శేఖర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల అమలులోకి తెచ్చిన జీఎస్టీ 2.0 వలన ప్రయోజనాలను, వివిధ స్లాబ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్, అర్థశాస్త్ర విభాగాధిపతి జి. వెంకట్రావు, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి జి. హారతి,అధ్యాపకులు ఎస్. అప్పనమ్మ, ఆర్. మౌనిక, బి. శ్రీనివాసరావు, ఎన్. ఆనంద్, కె. లక్ష్మి ప్రసన్న అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిరోధించాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల : చిన్న పిల్లలకు వివాహాలు చేయకుండా అందరూ కృషి చెయ్యాలని పీడీ ఝూన్సీ బై అన్నారు . పెళ్లి వయస్సు వచ్చేవరకు ఆడపిల్లలకు వివాహాలు చేయకూడదని ఆమె సూచించారు. మంగళవారం జి.మాడుగులలో అంగన్వాడీ పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. బాలింతలు, గర్భిణీలు కాయగూరలు ఎక్కువగా తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పళ్ళు తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గుతుందని సిడిపిఒ బాలమణి దేవి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ 2 ఈశ్వర్ రావు టిడిపి నాయకులు సోమెలి చిట్టిబాబు, పలువురు పాల్గొన్నారు.

అధికారుల అసమర్థతతో కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు

ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం మండలంలో ప్రభుత్వ అధికారుల పనితీరు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకుని వస్తోందని భవిష్యత్‌లో పునరావృతం కాకూడదని కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కద్రక కళావతి అన్నారు. మంగళవారం ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు ఎంపీటీసీలు, గిరిశిఖర పంచాయతీలు జరడ, నీలకంఠపురం, తిత్తిరి, వలసబల్లేరు, వబ్బంగి పంచాయతీలో శాస్వత రహదారుల నిర్మణానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. కురుపాం మెడికల్ ఎమర్జెన్సీ తలపించేలా ఉంటే మౌలిక సదుపాయాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని, ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి విద్యార్థులు ప్రాణాలు కాపాడాలని ఎంపీపీ శెట్టి పద్మావతి కోరారు. ఎఎంసి చైర్మన్ కద్రక కళావతి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులలో స్థానిక అన్ని పార్టీలు ప్రజాప్రతినిధులను కలుపుకుని అమలుచేయాలని, అభివృద్ధి సమాచారం అందరికీ తెలియజేయాలని సూచించారు. అధికారులు అసమర్థ పనితీరు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తోందని ఇక అధికారులు తీరు మార్చుకోవాలని, వచ్చే మండల సర్వసభ్య సమావేశం నాటికి ఇలాంటి పిర్యాదులు పునరావృతం కాకూడదని హెచ్చరించారు. జడ్పీటీసీ సుజనా, జడ్పీ కోఆప్సన్ మెంబర్ షేక్ నిషార్, వైస్ ఎంపీపీ బి.అన్నాజీరావు, తహశీల్దార్ కె.జయ, ఈఓఆర్డీ రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థుల మరణాలపై జాతీయ మానవ హక్కుల సంఘానికి వైసీపీ ఫిర్యాదు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు తోయక, అంజలి, తోయక కల్పన మరణం 140మందికి ఏకకాలంలో హెపటైటిస్ ఎ వ్యాప్తి ఘటనపై జాతీయ మానవహక్కుల సంఘం -ఢిల్లీ వారికి రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోమవారం పిర్యాదు చేసింది. అరకు ఎంపీ గుమ్మ తనూజా రాణి, ఎంపీ డాక్టర్ గురుమూర్తి ఆధ్వర్యంలో మాజీ ఉపముఖ్యమంత్రులు పాముల పుష్పశ్రీవాణి, పీడిక రాజన్న దొర, మాజీ ఎంపీ మాధవి, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, వైసిపి మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మాజీ జిసిసి చైర్మన్ డా శోభా స్వాతి రాణి కలిసి జాతీయ మానవహక్కుల కమిషన్ చైర్మన్ కు లిఖితపూర్వకంగా పిర్యాదు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వందలాది మంది ఆసుపత్రిలో మంచానపడ్డారని పేర్కొన్నారు. సమగ్రమైన ధర్యాప్తు నిర్వహించి విద్యార్థులకు నష్టపరిహారం, రాష్ట్ర ప్రభుత్వం వైద్య నిర్లక్ష్యం వల్ల జరిగిన నష్టానికి రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్య పు హత్య లే అన్నారు.

మారేడుపూడి భూములకు భూ నష్టపరిహారం ఇవ్వాలి : కొండారెడ్డి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం. : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని, జీడిగుప్ప గ్రామపంచాయతీ పరిధిలోగల కోటారు గొ మ్ము గ్రామంలో సిపిఎం గ్రామ నాయకులు ముత్తిపోయిన స్వామి అధ్యక్షతనపార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కదల కొండారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మారేడుపూడి గ్రామంలో 140 ఎకరాలు భూమి ఉన్నదని వారికి పట్టాలు ఉన్నవి అని అయినా వారికి ఇంతవరకు పోలవరం ప్యాకేజీ భూ నష్టపరిహారం ఇవ్వలేదు అని సంవత్సరాలు గడుస్తున్నా కాలయాపన చేస్తున్న అధికారులు భూమికి నష్టపరిహారం ఇవ్వకుండా కుంటిసాకులు చెబుతున్నారని అన్నారు. గ్రామములో నిర్వాసితులకు నష్టపరిహారం వరకు ఇచ్చారు అని మరి ఆ భూ యజమానులకు భూమికి నష్ట పరిహారం ఎందుకు ఇవ్వలేదని ఎవరు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు అందరికీ రీసర్వే చేసి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం పేరుతో మా కొండరెడ్డి గ్రామాలను పట్టించుకోవడంలేదని గ్రామాలను ఎప్పుడు కాళీ చేపిస్తారో క్లారిటీ ఇవ్వని అధికారులు కనీసం ఖాళీ చేయించే వరకు నైనా మాకు అభివృద్ధి పలాలను అందించాలని ఆయన కోరారు. రాష్ట్రమంతా ప్రజలుఆర్టీసీ బస్సులో ఫ్రీగా తిరుగుతుంటే మేము ఏం పాపం చేశామని మాకు ఒక్క బస్సు కూడా తిప్పడం లేదని ఆయన వాపోయారు, జీడిగుప్ప ,పోచవరం, ఎప్పుడుగ్రామాలు కలుపుతూ రెండు పూటలా ఆర్టీసీ బస్సు ని నడపాలని మాకు రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన ఆర్టీసీ మేనేజర్ ని కోరడం జరిగినది, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఖాదర్ బాబు, పార్టీ సభ్యులు జోగి రెడ్డి, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయటం నేరం : ఎంపీడీవో శ్రీనివాస్‌దొర

విశాలాంధ్ర-చింతూరు : బాల్య వివాహాలు చేయటం నేరమని చింతూరు ఎండిఓ సుండం శ్రీనివాస్ దొర పేర్కొన్నారు. బొడ్రాయిగూడెం గ్రామం నందు బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ అవగాహన కార్యక్రమం ఆయన మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు మరియు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయకూడదని గ్రామస్తులకు తెలియజేసారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006, సెక్షన్:15 ప్రకారం పెళ్లి చేస్తే నాన్ బెయిలబుల్ నేరమని అలాగే సెక్షన్:10 ప్రకారం బాల్య వివాహం జరిపించిన, నిర్వహించిన, ప్రణాళిక చేసిన, ఆదేశించిన వారందరికీ రెండు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు లక్ష రూపాయల జరిమానా విధించవచ్చు అని తెలిపారు. అంతేకాకుండా చిన్న వయసులో వివాహం జరపడం వలన తల్లికి, బిడ్డకి ప్రమాదకరం అని తెలిపారు. చిన్న వయసులో గర్భం దాల్చడం వలన మాతా శిశు మరణాలు జరగడం, పిల్లలు తక్కువ బరువుతో పుట్టడం, పౌష్టికాహార లోపం, రక్తహీనత వంటి పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో బాగంగా గుర్తించిన డ్రాప్ ఔట్ పిల్లలను తిరిగి స్కూల్ నందు జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుండం శ్రీనివాస్ దొర, చింతూరు మండల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి. పి.జయలక్ష్మి, పోలీస్ శాఖ నుండి కే.విజయకుమార్, చింతూరు మండల డిప్యూటీ ఎంపిడిఓ, సెక్టార్ పర్యవేక్షణ అధికారిణి పి.సంఘమిత్ర, ముకునూరు సచివాలయం సెక్రటరీ విద్యాసాగర్, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి, విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రతి రైతు వ్యాపారవేత్తగా ఎదగాలి

- వాణిజ్య పంటల దిశగా రైతులు మొగ్గుచూపాలి
- జిల్లా అభివృద్ధిలో వ్యవసాయ, ఉద్యానవన రంగాలు కీలకపాత్ర
- కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-సాలూరు : జిల్లాల ప్రతి రైతు ఒక వ్యాపారవేత్తగా ఎదగాలని, ఆ దిశగా అధిక రాబడి వచ్చే పంటలు, వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గుచూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. అంతర పంటలు వేయడం, ఖాళీగా ఉండే పొలం గట్ల మీద ఆకుకూరలు, పూలమొక్కల పంటలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. పొలాల్లో అధిక ఆదాయం వచ్చే విత్తనాలు వేయాలని, వరికి బదులుగా అధిక ఆదాయం వచ్చే పంటల దిశగా రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. రైతులు మఖానా, ఓట్స్, క్వినోవా రైస్, బ్లాక్ రైస్ వంటివి వేసుకోవాలని సూచించారు. ప్రతి పంట మీద రైతుకు ఎక్కువ ఆదాయం వచ్చేలా డీపీఆర్ తయారు చేయాలని, ప్రతి రైతు వ్యాపారవేత్తగా ఎదిగేలా చొరవ చూపాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు కలెక్టర్ దిశా నిర్దేశం జారీ చేశారు. మంగళవారం సాలూరు మండలంలోని మామిడిపల్లి ప్రాంతాన్ని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. అనంతరం సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన రైతులతో ముఖాముఖి లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి రైతులు సంప్రదాయ సేద్యం దిశగా అడుగులు వేయడం శుభ పరిణామమని అన్నారు.జిల్లావ్యాప్తంగా సుమారు 67, 000 ఎకరాల్లో సాంప్రదాయ సేద్యం చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఉద్యానవన పంటల్లో కూడా మంచి మార్పులు వస్తున్నాయని, ఈ ఏడాది జిల్లా అభివృద్ధిలో వ్యవసాయ, ఉద్యానవన రంగాలు కీలకపాత్ర పోషించనున్నట్లు వివరించారు. గతంలో కంటే ఈ ఏడాది మరింత ఎక్కువ వృద్ధిని మనం చూడబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి మంచిగా వర్షాలు కురవడం వలన పంటలు బాగా వచ్చాయని, కావున ఈ సంవత్సరం జిల్లా మరింత అభివృద్ధిని, ఆదాయాన్ని పొందుతుందని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రైతులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సేంద్రియ రైతులు సాధించిన వృద్ధిని పరిశీలించేందుకు అందరూ రావడం జరిగిందని అన్నారు. ఇక్కడి రైతులు చాలా ఆదర్శవంతంగా వ్యవసాయం చేస్తున్నారని, సంప్రదాయ పద్ధతుల్లో పంటల్ని పండించడమే కాకుండా అంతర్ పంటలపై కూడా మంచి అవగాహన ఉందని కితాబిచ్చారు. అలాగే పొలం గట్ల పైన కూడా అనేక రకాలైన కూరగాయల్ని, పూలమొక్కల పంటలను సాగుచేసి చాలా ఉన్నతంగా ఆలోచన చేయడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. రైతుకు లాభం చేకూర్చాలంటే వాణిజ్య పంటల గురించి,అధిక రాబడి తెచ్చే పంటలపై అవగాహన ఉండాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖకు సూచించడం జరుగుతోందని తెలిపారు. ప్రతి పొలం మీద పంటలను సాగు చేయడం ద్వారా రైతుకి పెట్టుబడి పోనూ, అధిక రాబడి వచ్చేలా అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించామని అన్నారు. ప్రతి రైతుకు అధిక లాభాలు వచ్చే పంటలు, బహుళ పంటలు, అంతర్ పంటలు, ఎరువులు, కెమికల్స్ వినియోగించకుండా సంప్రదాయ పద్ధతుల్లో సాగు చేసి, ఆ రైతు ఒక మంచి లాభదాయకమైన వ్యవసాయ వ్యాపారంగా చేస్తూ, తన కుటుంబాన్ని అభివృద్ధి చేసుకునేలా వ్యవసాయ శాఖకు సూచనలు చేశామన్నారు. ఇక్కడ పొలాలు అరటి, చెరకు, వరి, మొక్కజొన్న పంటలకు అనుకూలమని, దీన్ని సంప్రదాయ సేద్యం చేయడం ద్వారా మరింత మెరుగైన ఆదాయం ఆర్జించవచ్చని అన్నారు. చెరుకు రసానికి వీలుగా మోడల్ గా తీసుకువస్తే రైతులకు మరింత ఎక్కువ లాభం ఉంటుందన్న విషయాన్ని గమనించడం జరిగిందని తెలిపారు. నాటు చెరకు కాకుండా ఈ కాలానికి తగ్గట్టుగా మేలు రకమైన విత్తనాలని వేయించడానికి చర్యలు తీసుకోమని చెప్పి సూచించడం జరిగిందన్నారు. పార్వతీపురం మన్యం వ్యవసాయ, ఉద్యానవన పంటల ఆధారిత జిల్లా అని, వ్యవసాయ, ఉద్యానవన రంగాలు జిల్లా అభివృద్ధిలో కీలకపాత్రను పోషించనున్నాయని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి టి.సంతోష్ కుమార్, మండల అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెలగలపాలెంలో జీఎస్టీపై అవగాహన : ఎంపీడీవో

విశాలాంధ్ర-కొయ్యూరు : ప్రజానీకం అందరం జీఎస్టీపై అవగాహన కలిగి ఉండాలని మండల అభివృద్ధి అధికారి బాలమురళీకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలో వెలగల పాలెం పంచాయితీలో జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో బాలమురళీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల జీఎస్టీ పై బాధిస్థాయిలో తగ్గింపు చేయడం జరిగిందని వీటిపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ఉన్న వివిధ సమస్యలను సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలో బోర్లు సమస్య అధికంగా ఉందని అలాగే కితాబు గ్రామంలో ఉన్న పాఠశాల సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను మంచిపౌరులుగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులకు విద్యా బుద్ధులతో పాటు మంచి చెడులు నేర్పించాలని, తద్వారా ఒక బలమైన తరం తయారుకావాలనేదే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ముస్కాబు కార్యక్రమంను చేపట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సిడిపిఓలు అంగన్వాడి వర్కర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మంచి పౌరుడుగా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. అబ్బాయిలు, అమ్మాయిల విద్యా ప్రమాణాలు మరింత పెరగాలని తెలిపారు. విద్యార్థులు దృఢమైన మానసిక స్థితి, దృఢమైన ప్రవర్తన కలిగి ఉండాలని, తద్వారా ఒత్తిడిని తట్టుకొని, కష్టాలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను కలిగి ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటు పిల్లల ఆరోగ్యం అతి ముఖ్యమని, దానికి అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు విద్యా బుద్ధులతో పాటు మంచి చెడులను నేర్పించాలని స్పష్టం చేశారు. మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల దుర్వినియోగం, సీజనల్ వ్యాధులు, వ్యక్తిత్వ వికాసం పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి పిల్లాడులో ఈ మార్పులు చూడాలని, ప్రతి రోజు మంచి అలవాట్లను ఆచరించేలా ఖచ్చితంగా నేర్పించాలని అన్నారు. ఒక బలమైన తరాన్ని తయారుచేయాలనేదే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. శతశాతం డెంటల్ చెకప్ చేయించాలని, వైద్యశిబిరాలు ఏర్పాటు చేయించాలని వివరించారు. ప్రతి విద్యార్థికీ కనీస విద్యాప్రమాణాలు ఉండాలని, ఆవిధంగా తయారు చేయాలన్నారు. అంగన్వాడీల్లో వ్యక్తిగత పరిశుభ్రత, శుభ్రమైన దుస్తులు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో లిముస్తాబులి కార్యక్రమం నిర్వహించి, అద్దం, సబ్బు, దువ్వెన, టవల్, బకెట్, హ్యాండ్ వాష్, పిల్లలు శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. అలాగే చిన్న మ్యూజిక్ బాక్స్ ఉండాలని తేల్చిచెప్పారు.ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ & ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, విద్యా శాఖ అధికారి శంకర్, ఐసీడీఎస్ పీడీ టి.కనక దుర్గ,పాఠశాల ఉపాధ్యాయులు, సీడీపీఓలు, అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాస్ వాలంటీర్స్‌కి శిక్షణ

విశాలాంధ్ర-వీరఘట్టం : ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉల్లాస్ వాలంటరీ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోగల నిరక్షరాస్యులైన వయోజనులందరి అక్షరాస్యతను పెంపొందించే రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో సుమారు 200 మంది ఉల్లాస్ వాలంటీర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి సత్యం నాయుడు, ఏపిఎం కె రాము తదితరులు హాజరయ్యారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం ఐసిడిఎస్ అధికారులు ఘనంగా బాలికల అంతర్జాతీయ దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా రాజవొమ్మంగి సీడీపీఓ సుజాత మాట్లాడుతూ బాల్య వివాహాలు,పోక్సో చట్టం,బాలికలకు అవసరమైన హెల్ప్ లైన్ నంబర్ కోసం,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ కోసం వివరించారు. అలాగే విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకొని సమాజ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అమ్మిరాజు, అంగన్వాడీ టీచర్స్ వెంకటలక్ష్మి, నూకరత్నం, కుమారి, వీరాలక్ష్మి,వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక సిఐ కన్నప్ప రాజువారి సిబ్బందితో ఎటపాక మండలంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ) లో యువత గంజాయి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు, గౌరవం, సమాజం పట్ల బాధ్యతగా బతకాలని గంజాయి కి బానిస కావద్దని, దాని వలన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, గంజాయి మత్తులో పడి ఏమి చేస్తున్నామో తెలియని స్థితిలో యువత ఉండకూడదని అటువంటి గంజాయి రవాణాపై ఎటువంటి సమాచారం ఉన్న దగ్గర్లో ఉన్న పోలీసు వారికి సమాచారం అందించగలరని కోరారు. అదేవిధంగా యువతంతా వృత్తి ట్రైనింగ్ లో మంచి తర్ఫీదు పొంది భవిష్యత్ పునాదికి పూలబాట వేసుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతకు సూచనలు ఇచ్చారు.

వైసీపీ చీప్ ట్రిక్స్...

ధ్వజమెత్తిన మండల ఉమ్మడి కూటమి నాయకులు

విశాలాంధ్ర-దేవీపట్నం : గత కొన్ని రోజులుగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై అసత్య ప్రకటనలు చేస్తూ నారావారి కల్తీ మద్యం అంటూ సోషల్ మీడియాలో అసత్యపు అవాస్తపు ప్రకటనలు చేస్తున్న వైసిపి పార్టీపై రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ వారి ఆదేశంలో మేరకు ఇందుకూరుపేట టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ దేవీపట్నం మండలం టీడీపీ మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు చారపు రాయుడు ఇతర సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఇందుకూరుపేట స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. టిడిపి మండల అధ్యక్షులు గొళ్ళ చంటిబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో పేద ప్రజలకు నకిలీ బ్రాండ్లు కల్తీ మద్యం పేరుతో ప్రజలకు సప్లై చేసి వారి మరణాలకు కారణమై మీరు అన్యాయంగా వేలకోట్లు సంపాదించి ప్రజల ఆరోగ్యాన్ని చీనించేలా చేసిన మీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని మీ పార్టీ ఉనికిని చాటుకోవడానికి నారావారి కల్తీ మద్యం అని కొత్త డ్రామాలు ఆడుతున్నారని మీ పార్టీ ఇదేవిధంగా సాగుతే కొన్నాళ్లకు భూస్థాపితం అవడం ఖాయం అని తెలిపారు జనసేన మండల అధ్యక్షులు చారపు రాయుడు మాట్లాడుతూ వైసీపీ చీప్ ట్రిక్సలి2019 నుంచి 2024వరకు కల్తీ మద్యం ఎవరు అమ్మారు. డిజిటల్ పేమెంట్స్ అనుమతి లేకుండా ఎన్నివేల కోట్లు నొక్కేసారో ప్రజలు చూసారు.

మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్సీ అనంతబాబు కూటమి ప్రభుత్వంపై ఏజన్సీలో కావాలనే బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రజలు బుద్ధి చెప్పిన ప్రయోజనం లేకుండా పోయింది. రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ కి ప్రధాన ఉద్దేశంవైసిపి మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్సీ అనంతబాబు పార్టీ ఆదేశాల మేరకు నారావారి కల్తీ మద్యం పేరుతో ర్యాలీ చేస్తూ కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం బలంగా చేస్తున్నారు. దాన్ని ద్వేషించి ఈ ఫోటో వైసిపి ప్రభుత్వం ఎంచుకున్న దారి చాలా హాస్యాస్పదంగా ఉందని కల్తి మద్యం ఎవరు తయారు చేశారు. ఎవరు ఆదేశాల మేరకు తయారు చేశారు అనేదానిపై ఎవరైతే పట్టుబడ్డారో జోగి రమేష్ ఆప్పలు జనార్ధన్ రావు ఎన్నో ఆసక్తికరమైన విషయాలు తెలియజేయడం జరిగింది. అన్నీ సోషల్ మీడియాలోను అలాగే న్యూస్ పేపర్ లోనూ యూట్యూబ్ లోను కూడా విపరీతంగా జనార్ధన్‌రావు ఎన్నో ఆసక్తికరమైన విషయాలు తెలియజేయడం జరిగింది. కానీ చంద్రబాబు నాయుడు మీద ఎలా బురదజల్లాలి అనేదానిపై చేసిన కుట్రలు బయటపడ్డాయి కానీ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్సీ అనంతబాబు బురద చల్లడం అనేది సరికాదు 19 నుంచి 25 వరకు మద్యం దుకాణాల్లో మీ ప్రభుత్వం సామాన్యుల రక్తం ఎలా పిండుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు మీకు చిన్న కిరాణా షాప్ లో కూడా పది రూపాయల కొంటే ఫోన్పే అవైలబుల్ కింద ఉండేది కానీ రోజు లక్షల్లో టార్న్ అవర్ ఉన్న మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్లను ఎందుకు అనుమతించలేదు అనేదానిపై ఒక్కసారి మీకు మీరు ప్రశ్నించుకోవాలి దాన్ని మానుకొని ఇలా బురద చల్లాలని చూస్తే ఇప్పటికే 11 సీట్లు పడిపోయిన మీ వైసీపీ పార్టీ రానున్న రోజుల్లో ఒకటి కూడా రాకుండా పోతుంది తస్మాత్ జాగ్రత్త ప్రజలన్నీ చూస్తున్నారు ప్రశ్నిస్తున్నారు మనం మాట్లాడే మాట ఒకటికి పది సార్లు ఆలోచించి మాట్లాడితే మర్యాద బాగుంటుందని లేకుంటే మీ పార్టీ రాష్ట్రంలోనే కనుమరుగైపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం మండల టిడిపి అధ్యక్షులు గోళ్ల చంటి బాబు గారు, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, ఏఎంసీ డైరెక్టర్ జొన్నల రాంబాబు, సొసైటీ చైర్మన్ మాగాపు బాబురావు, ఎక్స్ ఎంపీటీసీ షోరూం లక్ష్మి మాజీ జెడ్పిటిసి అభ్యర్థిని సూరం లేఖినా గంగాదేవి, కారం పోచమ్మ, శరభవరం మాజీ సర్పంచ్ తుర్రం పెంటన్నదొర, సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు ఇందుకూరు గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధ శ్రీనివాస్ పూడిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కలుము శ్రీనివాస్, చవళం రామకృష్ణ దొర టిడిపి సీనియర్ నాయకులు ఈత శివాజీ కొత్తపల్లి సత్యనారాయణ గుర్రం శివ కె శ్రీనివాస్, మాదే బాపన్న దొర కుంజం తాతాజీ తాతాజీ,, బి రామకృష్ణ మడకం చిరంజీవి జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు,సీనియర్ నాయకులు పి న్ మూర్తి, తాటి రాజేష్,కోండ్ల సురేష్ రెడ్డి, తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గా ప్రసాద్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

గిరి మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- బాల్యవివాహాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- విద్య ద్వారానే సమాజంలో గౌరవం
- వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ కీర్తి

విశాలాంధ్ర-చింతపల్లి : గిరిజన మహిళల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బీ. కీర్తి అన్నారు. మండల కేంద్రంలోని సాయి నగర్ వీధిలో ఉన్న వాసవ్య మహిళా మండలి ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో గిరిమహిళలు గౌరవింపబడాలన్నారు. బాల్యవివాహాల నియంత్రణతో పాటు, విద్య ద్వారానే మహిళలకు గౌరవం లభిస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా పైకి రావాలన్నారు. ముఖ్యంగా గిరి మహిళలు అభివృద్ధి చెందేందుకు ఆరోగ్యం, పోషకం, నైపుణ్యం, ఆర్థికాభివృద్ధి, విలువలుతో కూడిన విద్య, సమానత్వం తదితర వాటిపైద ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. మండలంలో 8 పంచాయతీల్లోని 184 గ్రామాల్లో గిరిజనుల కొరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యం, పోషకాహారంపై దృష్టి సారిస్తున్నామన్నారు. మన్యంలోని గిరిజనులకు క్షయవ్యాధి లక్షణాలు అధికంగా ఉన్నాయని, పేరొందిన ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గిరి గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సునీత, కౌన్సిలర్ విజయ, కోఆర్డినేటర్ సుబ్బారావు, అధిక సంఖ్యలో గిరి మహిళలు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ ఆకస్మిక సందర్శన

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వర్తించాలని, సమయపాలన పాటించాలని రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను వేగవంతం చేయాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. వీఆర్వోలు నిరంతరం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వివాదాస్పద భూముల కొలతలను విలేజ్ సర్వేయర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్యం కొరకు ఆసుపత్రికి వచ్చే రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలన్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక చౌక ధరల దుకాణాన్ని పరిశీలించి రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులను అవినీతికి ఆస్కారం లేకుండా సరుకులు అందించాలన్నారు. డీలర్లు సమయపాలన పాటించాలి అని సూచించారు కార్యక్రమంలో తహసిల్దార్ కే భరత్ కుమార్, పీహెచ్సీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

లంగుపర్తిలో రచ్చబండ కార్యక్రమం

విశాలాంధ్ర-అనంతగిరి : అరకు నియోజకవర్గం, అనంతగిరి మండలం లంగుపర్తి గ్రామ పంచాయితీ,వాలసి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ ఈ ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గపు చర్యను వ్యతిరేకిస్తూ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు అరకు నియోజకవర్గ శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ఆదేశాల మేరకు వైసీపీ అనంతగిరి మండల పార్ట అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ ఆధ్వర్యంలో బివైయస్సార్సిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగముగా రచ్చబండ కార్యక్రమ సభనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు & కార్యకర్తలు కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న వైఫల్యాలను ఇంటింటికి చెరువేలని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నటువంటి మెడికల్ కాలేజీలను, ప్రస్తుతం అధికారంలో రాగానే కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ చేస్తూ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలను దగా,మోసం చేస్తున్నారని, ప్రజల యొక్క విద్య, వైద్యం పట్ల చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అనంతగిరి మండలం జడ్పీటీసీ సభ్యులు దురు గంగన్న దొర, లంగుపర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ జన్ని సన్యాసి దొర, ఎల్వాలసి గ్రామ పంచాయతీ సర్పంచ్ సాంబి సన్యాసిరావు, వైసీపీ అనంతగిరి మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాడి కృష్ణమూర్తి నాయుడు, మాజీ సర్పంచులు బాకా గురుమూర్తి కేరంగి ధర్మన్న, వైసీపీ అనంతగిరి మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు జన్ని విశ్వనాథం, వైసీపీ నేతలు భీమల రాజ్‌కుమార్, పండన్న, సన్యాసిరావు, రవి సన్యాసి, లక్ష్మణ్, సిద్దు, కొండన్న, దేముడు, చిన్నయ్య తౌడన్న, సింహాద్రి, అప్పన్న కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాన్ని ఆర్.బి.ఎస్.కె పీఓ పరిశీలన

విశాలాంధ్ర-బెలగాం : శారీరక, మానసిక వైకల్యంతో ఉన్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టీ. జగన్ మోహనరావు సూచించారు. బెలగాం చర్చివీధి డివిఎంఎం ఉన్నత పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. వైద్య సిబ్బంది అక్కడ పిల్లలకు నిర్వహించిన హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు పరిశీలించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వినికిడి, దృష్టి, మేధో శక్తి సమస్యలు, సెరిబ్రల్ పాల్సీలతో కేంద్రంలో ఉన్న 25 మంది పిల్లలకు బరువు, ఎత్తు, హిమోగ్లోబిన్, ఇతర ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య సిబ్బంది స్క్రీనింగ్ జరిపారు. వివరాల ఆన్లైన్ నమోదు తీరును ఆయన పరిశీలించారు. కేంద్రంలో పిల్లల వైకల్యాలకు సంబంధించి రీహేబిలిటేషన్ ప్రక్రియపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. డిఇఐసి కేంద్రం ద్వారా మెరుగైన ఫలితాలు కొరకు కృషి చేస్తామన్నారు. పిల్లల్లో ఎదుగుదల, పుట్టుకతో సంక్రమించిన కొన్ని ఆరోగ్య సమస్యలు, వైకల్యాలకు డిఇఐసి కేంద్రం ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించడం, ఉపకరణాలు అందజేయడం జరిగిందన్నారు. వీరు తరచూ ఏ ఇతర వ్యాధులకు గురికాకుండా రోగనిరోధకశక్తి వృద్ధికి పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలని, రక్త హీనత లేకుండా నిర్దేశించిన మోతాదులో ఐరన్ మాత్రలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవిచంద్ర, సూపర్వైజర్లు పుష్ప, జయ గౌడ్, ఐఆర్పి తిరుమల దేవి, అనిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతుల రిలే నిరాహార దీక్షకు మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు సంఘీభావం

కాఫీ రైతులకు న్యాయం జరగాలంటూ డిమాండ్

విశాలాంధ్ర-జీకే వీధి/కొయ్యూరు : మండలంలోని పెదవలస గ్రామంలో కాఫీ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం 9వ రోజుకు చేరుకుంది. ఎన్.హెచ్ - 516ఈ జాతీయ రహదారి నిర్మాణం పనుల కారణంగా తమ భూములు కోల్పోయిన 77 మంది రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు పాల్గొన్నారు. రైతులతో కలిసి దీక్షలో కూర్చునిన ఆయన కాఫీ రైతులకు న్యాయం జరిగే వరకూ నేను వారికి అండగా ఉంటాను అని తెలిపారు. రహదారి పనులు మొదలు పెట్టేసారు కనుక తక్షణమే నష్టపరిహారం చెల్లించాలన్నది కాఫీ రైతుల ప్రధాన డిమాండ్. ప్రభుత్వ నిర్లక్ష్యంతో తమ జీవనాధారం నశించిందని రైతులు వాపోతున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు,సంఘ నాయకులు మాట్లాడుతూ నష్టపరిహారం లేకుండా పనులు కొనసాగితే, దీక్షలు మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.

సిపిఆర్ గురించి అవగాహన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వర్ణ లత ఆధ్వర్యంలో మంగళవారం సిపిఆర్(క్యాడియా పాలమానారి రేషసిషన్) అవగాహన నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిపిఆర్ అవగాహన గురించి ఈనెల అక్టోబర్ 13నుండి 17వరకు జరుగుతుందనీ సిపిర్ అనేది ఎవరికైనా గుండె పోటు లేదా హఠాత్తుగా కళ్ళు తిరిగి పడిపోయిన పరిస్థితులలో వారికీ గాలి పీల్చే విధానం గూర్చి సిపిఆర్ ఎలా చేసే విధానం గురించి వివరించారు. 6 సచివాలయా లలో (ఉప కేంద్రం) పరిధిలో ఈ సిపిఆర్ గురించి పాఠశాలలో, హాస్టల్లో, ఆ పరిధిలో వున్న ప్రజలకు అవగాహన నిర్వహించడం జరిగినదని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పీహెచ్ ఎన్ భద్రకాళి, హెచ్‌వి సీత, ఏఎన్ఎంలు హెచ్ఎలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.17 కోట్ల పనులకు సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-వై.రామవరం : 2024 25 సంవత్సరంలో ఉపాధి హామీ పనులకు సంబంధించి మంగళవారం వై.రామవరం ఉపాధి కార్యాలయం లో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. పిడి డా.విద్యాసాగర్ ఈ ప్రజావేదికలో పాల్గొన్నారు.మట్టం 2278 పనులకు రూ 17.54 కోట్లు తో చేయించిన ఈ పనులలో ఉపాధి హామీ,ఐటిడిఎ, పిఆర్ శాఖలలో రూ 68 లక్షల కొలతలో తేడాలు సంబంధించి తిరిగి ఆ పనులు పూర్తి చేయాలని పీడీ ఆదేశించారు.అలగే రూ.6789 రికవరీ కి ఆదేశించారు.రూ 7 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ డి టీ ఎస్ విశ్వనాథ్,ఎంపీడీవో బాపన్న దొర,విజిలెన్స్ అధికారి సురేష్‌కుమార్, ఎంపీపీ ఆనందరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ లు విశ్వామ్మ, జోగిరెడ్డి, ఏపీ ఓ లో సాయి బాబా, స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకంపై అవగాహన

విశాలాంధ్ర-అనంతగిరి : గుమ్మకోట సచివాలయంలో పంచాయతీ సర్పంచ్ అప్పారావు ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రాముఖ్యత గూర్చి, ఓబిసిటి గురించి, పిల్లల ఎదుగుదల గురించి గ్రామ చేల్డ్ ప్రొటెక్షన్ కమిటీ గురించి, ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం, ప్రతి ఒక్క లబ్దిదారులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజార్ జి.కృష్ణ వేణి,ఉపసర్పంచ్ కన్నయ్య, కార్యదర్శి ధర్మ,రెవిన్యూ అధికారి కోటిబాబు, వెలుగు సీ.సీ త్రినాధ్, మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు,వైద్య సిబ్బంది, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

బాలల హక్కులు, చట్టాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

తాజంగి గ్రామంలో ర్యాలీ నిర్వహణ

విశాలాంధ్ర-చింతపల్లి : బాలల హక్కులు, చట్టాలపై బాలికలకు వ్యాస రచన పోటీ నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు డి.జయభారతి, జి సౌజన్య అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం తాజంగి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల హక్కులు, చట్టాలపై బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో పిల్లలు విద్య పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు. విద్యా ప్రాముఖ్యత పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.బాలికల సంరక్షణ, బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా బాలికలకు శారీరకంగా, మానసికంగా వచ్చే సమస్యల గురించి వివరించారు. అదే విధంగా పోక్సో చట్టాలు గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో మొదటి బహుమతి పాంగి వైష్ణవి, ద్వితీయ బహుమతి లింగేటి లక్ష్మి, అలాగే మ్యూజికల్ చైర్స్ పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పడాల్ దాస్, ఉపాధ్యాయులు జే నాగలక్ష్మి, ఏ శేషమాంబ, కే ప్రియాంక, డి.శాంతికుమారి, అంగన్వాడీ కార్యకర్తలు బి.నీలిమ, డి.జానకి, ఎల్.భవాని, బి.సుభద్ర, కే.గౌరీ, టి.పార్వతి, బి.రాజేశ్వరితో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సురక్ష యాప్‌ను డౌన్లోడ్ చేసుకోండి

విశాలాంధ్ర-సీతానగరం : డిప్యూటీ కమీషనర్ & అసిస్టెంట్ కమీషనర్, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను ప్రజలందరూ డౌన్లోడ్ చేసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ డి.పద్మావతి తెలిపారు. లైసెన్స్ ఏ4షాపుల నందు కొనుక్కొనే ప్రతి మద్యం బాటిల్‌ను ఈ యాప్ ద్వారా స్కాన్ చేసుకొని మద్యం నాణ్యతను తనికీ చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలోబెల్ట్ షాపులు నిర్వహించరాదని తెలిపారు. సదరు షాప్ యజమానులకు చట్టంలోగల నియమ నిబంధనలను పాటించాలని, మద్యాన్ని ఎం ఆర్ పి ధరలకే విక్రయించాలని, ఎక్కడైనా గొలుసు దుకాణాలు గాని, పొరుగు రాష్ట్రాలకి చెందిన అక్రమ మద్యం (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్) గాని,నాటుసారాయి గాని ఏమైనా ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్14405కి లేదా 9440902373 నెంబర్ కి తెలియపరచాలని తెలియజేసినారు.

గుమ్మకోట సచివాలయంలో స్త్రీనిధి పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అనంతగిరి:గుమ్మకోట సచివాలయంలో ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించడం జరిగింది గ్రామ సభలో వెలుగు సిసి త్రినాథ్ స్త్రీనిధి పోస్టర్ గుమ్మకోట పంచాయతీ సర్పంచ్ పాగి అప్పారావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. గుమ్మకోట సచివాలయం పరిధిలో ఐదు గ్రామ సంఘాల సభ్యులకు స్త్రీనిధి రుణాల కోసం వివరించడం జరిగింది, 2025 ఏప్రిల్ నెల నుండి ఈనెల వరకు ఇప్పించిన బ్యాంకు రుణాల వివరాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు రాజకీయ నాయకులు, మహిళలు, గ్రామ సంఘం వివోఏలు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో జాయింట్ కలెక్టర్, ఇంచార్జ్ ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి మంగళవారం సమీక్షించారు. గిరిజన మారుమూల ప్రాంతాల్లో అంబులెన్సులు వెళ్లేలా రహదారులకు అంచనాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసారన్నారు. అందులో భాగంగా జేఈలు క్షేత్రస్థాయిలో రహదారులను పరిశీలించి వీడియో, ఫోటోలు తీసి వివరించాలని కోరడం జరిగిందని అన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కొన్నింటిని పరిశీలించడం జరిగిందని వివరించారు. మిగిలిన వాటిని పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై మండల స్థాయిలో సమీక్షించిన ఆయన ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలను జారీచేశారు. అంచనాలు పక్కాగా ఉండాలని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి వి.ఎస్.నగేష్ బాబు, జేఈలు తదితరులు పాల్గొన్నారు.

చేతబడి నెపంతో వ్యక్తిపై దాడి

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు మండలంలోని చిడుమూరు గ్రామంలో సోమవారం రాత్రి చేతబడి చేస్తున్నాడని నేపంతో ఒక వ్యక్తిపై దాడి జరిగింది. వివరాల్లోకి వెళితే చె చిడుమూరు గ్రామానికి చెందిన బొక్కిలి మల్లయ్య తన మనమరాలు అనారోగ్యానికి గురైందని దానికి కారణం దుర్వ పిచ్చయ్య కారణమని అతనితో గొడవపడ్డాడు. గొడవపడి కత్తితో దాడి చేశాడు. దుర్వ గుంపులోనే గొడవ జరగడంతో పిచ్చయ్య అరుపులు అరవడంతో అతని కుమారులు విజయ్ కుమార్, మీద మల్లయ్య దాడి చేశాడు. అప్పటికే మేకలు విని మల్లయ్య పారిపోయాడు. గాయపడిన మల్లయ్య చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చింతూరు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు సాగిస్తున్నారు.

విశాఖలో గూగుల్ పెట్టుబడుల ఒప్పందం పట్ల టీడీపీ నేతలు హర్షం

విశాలాంధ్ర-సీతానగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి లోకేష్‌ల తీవ్రకృషివలన విశాఖపట్నంలో గూగుల్ పెట్టుబడుల ఒప్పందం అమలులోకి రావడంపట్ల మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదేశాలు, సూచనలు మేరకు మంగళవారం సాయంత్రం సీతానగరం మార్కెట్లో అభినందన కార్యక్రమాలను, పటాస్ కాల్చి ఆనంద ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కేకును కోసి అందరికీ పంచిపెట్టారు.గూగుల్ తో కలిసి దేశంలోనే అతిపెద్ద ఏ1డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుచేయడంవల్ల ఉత్తరాంధ్ర అనతికాలములోనే పెద్ద ఎత్తున అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. అమెరికా బయట మొట్టమొదటిసారిగా పెద్దఎత్తున గూగుల్ సంస్థ విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టడం డబుల్ ఇంజన్ సర్కారుతోనే సాధ్యమైనదన్నారు. టిడిపి ఉమ్మడి ప్రభుత్వం సర్కారు చరిత్రలో ఇది ఒక మైలురాయిగా వారంతావర్ణించారు. విశాఖను ఐటీ హబ్ గా తయారు చేసేందుకు ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ కంకణం కట్టుకున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. గూగుల్ సంస్థను అమెరికా నుండి విశాఖతేవడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయంగా చెప్పారు. పెద్ద పెద్ద ఐటీ కంపెనీలు విశాఖపట్నం వస్తున్నాయని తెలిపారు.నియోజక వర్గం నుండి సీఎం నారా చంద్రబాబు నాయుడుకు, ఐటీ శాఖమంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్‌చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ఎంట సత్యంనాయుడు, రౌతువేణుగోపాల నాయుడు, సాల హరిగోపాలరావు, దామినేని భానుప్రసాద్, కంకణాలపల్లి అరవింద్‌కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, జొన్నాడ తేరేజమ్మ గరికయ్య, మమ్ముల విశ్వేశ్వరరావు, సత్యనారాయణ, లక్ష్మణరావు, దేముడు ఇజ్జాడ రాంబాబు, సతీష్, సూరిబాబు, సుమన్, బుడితి రమేష్, తేలు చంద్రశేఖర్, బూరాడ చిరంజీవి, మర్రాపు సత్యనారాయణ, గునుపూరు అప్పంనాయుడు, తెంటు వెంకట అప్పలనాయుడు, గాజాపు శ్రీనివాసరావు, కోట్నాన రామకృష్ణ నాయుడు, ఎగిరెడ్డి భాస్కర రావు, ఉడమల సూర్యనారాయణ, రెడ్డి సింహాచలం నాయుడు, తేలు తిరుపతి, గొట్టాపు అప్పారావు, బోగి శంకరరావు, బోన్నాడ సత్యనారాయణ, యాంద్రాపు ప్రసాదరావు, రెడ్డి సింహాచలంనాయుడు, సోమిరెడ్డి రమేష్, పైల నాగభూషణరావు, శ్రీనివాసరావు, వంజరాపు గుంపస్వామినాయుడు, మరిపి సురేష్, మర్రాపు శంకరరావు, మర్రాపు సత్యనారాయణ, పోల శ్రీనివాసరావు, తెంటు రామారావు, బలగ శ్రీనివాసరావు, వాకాడ పారినాయుడు,కొల్లి సురేష్, సబ్బాన జగన్నాథం, మర్రాపు శంకరరావు, నీరస చంద్రశేఖరరావు జ్యోతి,కళ్యాణ బలరాం, బుడితి గోపాలకృష్ణ, యాళ్ల రామినాయుడు, కండ్యాన రవీంద్రనాయుడు, బలగ ధనంజయ నాయుడు, బోను శ్రీనివాసరావు, మీసాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి ప్రాంతాల్లో రహదారి సౌకర్యం కల్పించడంతో ప్రభుత్వాల నిర్లక్ష్యం

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలో గల తీగలవలస పంచాయతీ పనసబంధ, కిన్నెర లోవ పివిటిజి గ్రామస్తులు గత మూడు నెలలుగా శ్రమ దానంతో చేపడుతున్న రహదారి నిర్మాణ పనులను ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తాపుల క్రిష్ణరావు, గ్రామాన్ని సందర్శించి రహదారి సమస్యపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర వివక్షత చూపిస్తున్నారు. అని వారు అన్నారు. ఐటిడిఎ నిధులతోనైనా రహదార్లు నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా అక్కడ ఐటిడిఏ పిఒ, ఇంజనీరింగ్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నరన్నారని వారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలస్యంతోనే ఆదివాసులకు డోలి మోతలు తప్పలేదన్నారు. రాష్ట్రపతికి చెప్పుకొన్నా మెరుగైనా రహదారి సౌకర్యానికి ఆదివాసులు నోచుకోక పోవడం దురదృ ష్టకరం అన్నారు. డోలీ మోతల రహిత ఆదివాసి ప్రాంతం మా లక్ష్యం అని ప్రకటించుకున్న రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆదిశగా ప్రయత్నిస్తున్న దాఖలాలు ఎక్కడ కనిపించ లేదని వారు ఆరోపించారు. పనసబంధ కిన్నెర్లోవ గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం 2017-18ప్రభుత్వంలో మంజూరైన నిధులు గుత్తి దారు కాజేసరన్నారు, తిరిగి అదే రహదా రికి గత వైసీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయోగా.దాంతో రహ దారికి పద్ద గోతులు పూడ్చి,కేవలం రెండు సిమెంట్ పైపులు డంపింగ్ చేసి,కొద్దిపాటి క్రషర్ బుగ్గి వేసి గుత్తి దారులు బిల్లులు మార్చుకొని నిర్మాణ పనులు అర్ధంతరంగా వదిలేసరు అని ఆయన అన్నారు.

దాంతో ప్రస్తుతం ఎడతెరిపి లేకుం డా కురుస్తున్న వర్షాలకు రహదారి కోతకు గురై పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవ దంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నార న్నారు. వీటిపై సమగ్ర దర్యాప్తు జరిపంచి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.చేసేది ఏమి లేక గ్రామస్తులు మూడు నెలలుగా స్వచ్ఛందంగా శ్రమదానం పనులు చేస్తుంటే అధికారు లు గానీ ప్రజా ప్రతినిధులు గానీ కన్నెత్తి చూడకపోవడం దుర్మార్గం అన్నారు. స్థానిక ఎంపీపీ కూడా రాజబాబు దత్తత తీసుకున్న తీగల వలస పంచాయితీ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతుంటే ఆయన ఎక్కడ దాక్కొన్నారన్నారు. తక్షణమే పీఎం జన్మన్ నిధులతో పనసబంధ కిన్నెర్లోవ పివిటిజి గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలోవార్డు మెంబర్ సీదరి చందు, వంశీ, జ్యోతి, చిట్టిబాబు, సూరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.